మహా గణపతిం మనసా స్మరామి..







గణపతి బప్పా మోరియా.. వచ్చే ఏడాది జల్దీ రా.!



మహాగణపతి నిమజ్జనానికి వస్తుంటే ఎన్టీఆర్ మార్గ్, తెలుగుతల్లి ఫ్లైఓవర్, సెక్రటేరియట్ ప్రాంతాలు భక్తి పారవశ్యంతో వెల్లివిరిశాయి. మహాగణపతిని చూడగానే వేలాది మంది భక్తులు ఒక్కసారిగా బోలో గణేశ్ మహరాజకి జై అంటూ ఆ ప్రాంతం దద్దరిల్లింది. గణపతి బప్పా మోరియా.. వచ్చే ఏడాది జల్దీ రా.! అనే నామస్మరణతో ట్యాంక్‌బండ్ పరిసరాలు మార్మోగాయి. అదే విధంగా తెలుగు తల్లి ఫ్లైఓవర్ వద్ద ఒకవైపు విద్యుత్ కాంతులతో తళతళ మెరిసే సచివాలయం... మరోవైపు అమరుల స్మృతి చిహ్నం ఈ రెండింటి మధ్య అశేష భక్తజనంతో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జీహెచ్‌ఎంసీ, జలమండలి, ఎలక్ట్రిసిటీ, పోలీస్ శాఖలు సమన్వయంతో పని చేశాయి. నిమజ్జనం సాఫీగా కొనసాగేలా ఎంతో బాధ్యతగా సిబ్బంది వ్యవహరించారు.

– కవాడిగూడ



బై బై గణేశా.!



గంగమ్మ ఒడికి చేరుతున్న విఘ్నేశ్వరుడిని గణపతి బప్పా మోరియా... వచ్చే ఏడాది జల్దీ రా.. అంటూ భక్తులు నినదించారు. పదకొండు రోజుల పూజలు అందుకున్న గణపతిని భక్తులు మంగళవారం నిమజ్జనం చేశారు. ముషీరాబాద్, అంబర్‌పేట జోన్ పరిధిలో మంగళవారం గణేశ్ నిమజ్జనోత్సవం కనులపండువగా సాగింది. మేళ తాళాల మధ్య గల్లీల నుంచి వినాయకులు ఊరేగింపుగా ప్రధాన రహదారులపైకి వచ్చాయి. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వాగత వేదికల నుంచి గణేశుడి శోభాయాత్రకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అడుగడునా స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో అన్నదానాలు చేశారు.

– ముషీరాబాద్, అంబర్‌పేట జోన్ బృందం



తిలక్‌నగర్‌లో గణేశుడి చివరి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో శోభాయాత్రకు తరలి వెళ్తున్న మద్దూరి శివాజీ, మధుసూదన్, శక్తిసింగ్



చెప్పల్‌బజార్‌లో గణేషున్ని నిమజ్జనానికి తరలిస్తున్న భక్తులు, కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్‌యాదవ్



చే-నంబర్ చౌరస్తాలో శోభాయాత్రకు వారికి స్వాగతం పలుకుతున్న బీజేపీ శ్రేణులు



తిలక్‌నగర్ రైల్వే బ్రిడ్జీ వద్ద కళాకారులతో కలిసి గణనాదులకు స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ నాయకులు గరిగంటి రమేష్, దిడ్డి రాంబాబు



తిలక్‌నగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జీ వద్ద స్వాగత వేదికపై నృత్యాలు ప్రదర్శిస్తున్న కళాకారులు



స్ఫూర్తి భవన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రసాదం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి సతీమణి కావ్య



చే-నంబర్ చౌరస్తాలో భక్తులకు ప్రసాదం అందజేస్తున్న అంబర్‌పేట ఆర్యవైశ్య సంఘం నాయకులు



బూరుజు గల్లీ హనుమాన్ ఆలయ గణపతిని పల్లకీలో తీసుకెళ్తున్న భక్తులు



నింబోలిఅడ్డ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదం పంపిణీ చేస్తున్న అధ్యక్షుడు సుధాకర్‌గుప్తా



గంగమ్మ ఒడికి చేరుతున్న బాగ్ అంబర్‌పేటలోని సాయిబాబా ఆలయ గణనాథుడు







స్వామివారి కల్యాణంలో వేదపండితులు కాశీనాథశర్మ, కల్యాణం చేస్తున్న పండితులు



గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గణేషున్ని నిమజ్జనానికి తరలిస్తున్న కేసరి నర్సింగ్ యాదవ్



వాటర్ బాటిల్స్ పంపిణీ చేస్తున్న ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్



బర్కత్‌పుర పార్క్ వద్ద గణేష్ నిమజ్జన పూజలో పాల్గొన్న శరత్‌శ్యామ్ తదితరులు



నల్లకుంట ఫీవర్ ఆసుపత్రి ఎదుట ఉన్న స్వాగత వేదికపై నుంచి స్వాగతం పలుకుతున్న బీజేపీ హైదరాబాద్ సెంట్రల్‌జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌతం రావు, కార్పొరేటర్ అమృత



బర్కత్‌పుర చౌరస్తా వద్ద స్వాగతం పలుకుతున్న లీడర్ దిడ్డి రాంబాబు, దేవిరెడ్డి విజితారెడ్డి తదితరులు

పదకొండు రోజులుగా నిత్య పూజలు అందుకుంటున్న గణేశ్ లడ్డూకు ఎంతో ప్రత్యేకత ఉంది. నిమజ్జనానికి ముందు మండపాల్లో గణపతి లడ్డూలను వేలం పాటలో భక్తులు దక్కించుకున్నారు. అంబర్‌పేట, ముషీరాబాద్ నియోజకవర్గాల్లో లడ్డూ ధరలు అదరహో అనిపించాయి.

– అంబర్‌పేట, ముషీరాబాద్ జోన్ బృందం

గణేశ్ లడ్డూ.. ఎంతో రేటు!



భోలక్‌పూర్ హౌస్ వద్ద రూ.5.70లక్షలకు లడ్డూ దక్కించుకున్న స్థానిక వ్యాపారి షణ్ముఖభాను



పటేల్‌నగర్ చౌరస్తాలో రూ.3.63 లక్షలకు లడ్డూ దక్కించుకున్న అనుపాటి శ్రీనివాస్



వివేక్‌నగర్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ గణేశ్ లడ్డూను రూ.2.86లక్షలకు దక్కించుకున్న రాజుసింగ్



క్రాస్‌రోడ్ లక్ష్మీగణపతి ఆలయ లడ్డూను రూ.1.31 లక్షలకు దక్కించుకున్న ధరణి సుధీర్‌గుప్తా



సంజయ్‌నగర్‌లో రూ.80వేలకు.. కోళ్ల కార్తీక్, సంజయ్



ముషీరాబాద్‌లో లడ్డూను రూ.1.02లక్షలకు దక్కించుకున్న స్థానిక వ్యాపారి వినయ్



లడ్డూను లక్షరూపాయలకు దక్కించుకున్న వ్యాపారి నాగరాజు



గోల్నాక గంగానగర్‌లో రూ.75 వేలకు లడ్డు దక్కించుకున్న భక్తులు



అశోక్‌నగర్‌లోని స్ట్రీట్ నం.8లో 76 వేల ఒక్క రూపాయికి లడ్డూ దక్కించుకున్న శశాంక్, ప్రేమ్‌కుమార్‌యాదవ్

విమోచన దినం కాదు.. విధ్వంసకర దినం

పాశం యాదగిరి

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: తెలంగాణలో నేడు జరుపుకునేది విమోచన దినోత్సవం కాదని విధ్వాంసకర దినం అని సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి ఆవేదన వ్యక్తం చేశారు. నిజాం ప్రభువుల బలగాలతో పాటు కేంద్ర ప్రభుత్వం పంపిన బలగాలు కూడా ప్రజలను దోపిడి చేసి విధ్వంసం సృష్టించారని విమర్శించారు. మంగళవారం సుందరయ్యపార్కులో వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాశం యాదగిరి మాట్లాడుతూ.... తెలంగాణ ప్రజలను చిత్రహింసలకు గురిచేసి పీడించుకు తిన్న నిజాం ప్రభువు, కాశీం రజ్వీలతో పాటు పలువురిని పాకిస్తాన్‌కు ఎలా పంపారు అని ప్రశ్నించారు. ప్రజలను చిత్రహింసలకు గురిచేసిన కాశీం రజ్వీ సైన్యాన్ని ప్రభుత్వం ఎందుకు శిక్షించలేదని అన్నారు.



విమోచన దినోత్సవంలో పాల్గొన్న సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, ఉపేంద్ర

◆ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఉపేంద్ర మాట్లాడుతూ.... దేశ స్వాతంత్ర్యానికి పూర్వమే తెలంగాణ ప్రాంతాలలో భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరీ నుంచి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిగిందన్నారు. ఆ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని కులగణన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు వివేక్, ప్రధాన కార్యదర్శి పి.వెంకటస్వామిగౌడ్, సీనియర్ ఉపాధ్యక్షులు బబ్లూ, హౌస్‌ఫెడ్ డైరెక్టర్ ఎ. కిషన్‌రావు, మాజీ అధ్యక్షులు వి. నాగభూషణం, సంపత్‌రెడ్డి, నిమ్మ రాజశేఖర్, సాగర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల కుటుంబాలను గాలికొదిలేశారు : సుల్తాన్ యాదగిరి

కాచిగూడ: బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో అమరవీరుల కుటుంబాలను గాలికి వదిలేసి తెలంగాణ ఉద్యమకారులను తొక్కివేసిందని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి ఆరోపించారు. నిజాం నుంచి స్వాతంత్ర్యం వచ్చిన రోజు సందర్భంగా మంగళవారం గన్‌పార్క్ అమరవీరుల స్థూపం వద్ద ఉద్యమకారుల జేఏసీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్స వేడుకలను నిర్వహించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఫిరాయింపులను ప్రోత్సహించి, డబ్బుతో రాజకీయాలు నడిపి ప్రస్తుతం అబద్ధాలతో కూడిన మాటలను బీఆర్‌ఎస్ నేతలు మాట్లాడడం విచారకరమని అన్నారు.

వైభవంగా భగవాన్ విశ్వకర్మ జయంతి

చిక్కడపల్లి: ప్రపంచ సృష్టికర్త అయినటువంటి విశ్వకర్మ భగవానుడు ప్రపంచానికి పనిముట్లు అందించిన మహోన్నతమైన దైవమని ప్రముఖ విద్యావేత్త సీహెచ్.వాణీశ్వరశాస్త్రి అన్నారు. మంగళవారం వివేక్‌నగర్ చౌరస్తాలో విశ్వకర్మ ముషీరాబాద్ యువజన అధ్యక్షుడు బిజ్జారం వీరాబ్రహ్మేంద్రచారి, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు అభిషేక్ కెనడీల ఆధ్వర్యంలో జరిగిన విశ్వకర్మ జయంతిలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానవుడి జననం నుంచి తనవు చాలించే వరకు మానవ మనుగడకు



సీహెచ్.వాణీశ్వరశాస్త్రిని సన్మానిస్తున్న వీరాబ్రహ్మేంద్రచారి, అభిషేక్ కెనడీ

అవసరమైన అన్ని వస్తువులను సృష్టించినటువంటి భగవానుడు విశ్వకర్మ అని ఆయన అన్నారు. కార్యక్రమంలో నాయకులు గుర్రంశంకర్, శీలం సత్యనారాయణ, జగదీష్, రాజేష్, భాస్కర్‌రెడ్డి, సత్యం, సాయిరాం, సిద్ధు, అఖిలేష్ పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు

కాచిగూడ: వినాయక చవితి నిమజ్జనం సందర్భంగా నింబోలిఅడ్డ ప్రాంతంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై కాచిగూడ పోలీసులు కేసు నమోదు చేశారు. అడ్మిన్ ఎస్ఐ సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం... నింబోలి అడ్డ ప్రాంతానికి చెందిన సుభాష్ రాంజీ చందన్ (64) నింబోలిఅడ్డ ప్రాంతంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం తెలుసుకుని పోలీసులు పట్టుకున్నారు. అతడి వద్ద నుంచి 22 క్వార్టర్ బాటిల్స్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.